
శ్రీరస్తు


శుభమస్తు

శ్రీ అర్గలా స్తోత్రమ్

- భావార్థముతో -



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్
Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్
Kiron Type Institute

అర్గలా దేవి స్తోత్రమ్ - భావార్థముతో -

ఓం అస్యశ్రీ అర్గళా స్తోత్ర మహా మంత్రస్య, విష్ణుః ఋషిః అనుష్టుప్ ఛందః, శ్రీ మహాలక్ష్మీర్దేవతా, శ్రీ జగదంబా ప్రీతయే, సప్తశతీ పాఠాంగత్వేన జపే వినియోగః॥

శ్రీ జగదాంబ ప్రీతి కోసం సప్తశతీ భాగమైన ఈ అర్గళా స్తోత్రాన్ని జపిస్తున్నాను.

ఓం నమశ్చండికాయై నమః

మార్కండేయ ఉవాచ:

01. ఓం జయ త్వం దేవి చాముండే జయ భూతాపహారిణి।
జయ సర్వగతే దేవి కాళరాత్రి నమోఽస్తుతే॥

శ్రీ చండికా దేవికి నమస్కరిస్తున్నాను. శ్రీ మార్కండేయ ఋషి చెప్పిన విధంగా - విశ్వవ్యాప్తంగా సకల భూతాపహారిణీ, కాళరాత్రి రూపమైన శ్రీ చండికా దేవికి నమస్కారములు.

- - - === - - -

02. జయంతీ మంగళా కాళీ భద్రకాళీ కపాలినీ।
దుర్గా శివా క్షమా ధాత్రీ స్వాహా స్వధా నమోఽస్తుతే॥

పవిత్రమై, శక్తిరూపిణిగా, దుష్ట శిక్షణకు కాళీ రూపంలోను, శిష్టారక్షణకు దుర్గా రూపంలోను ఈ విశ్వాన్ని రక్షించే మహాకాళికి ప్రణమిల్లుతున్నాను. (ఈ శ్లోక పఠనం జీవితంలో అన్ని విషయాలలోనూ విజయాన్ని ప్రసాదించడమే కాక ఆధ్యాత్మిక వృద్ధికి దారి తీస్తుంది.)

- - - === - - -

03. మధుకైటభ విధ్వంసీ విధాతృవరదే నమః।
రూపం దేహి జయం దేహి యశో దేహి ద్విషో జహి॥

మధుకైటభులను సంహరించి బ్రహ్మదేవుని రక్షించిన జగన్మాత – నాకు రూపమును, విజయమును, యశస్సును ప్రసాదించుగాక. (ఈ శ్లోక స్మరణం వలన శరీరంలో జరిగే సకారాత్మక ప్రకంపనలు అన్ని రకాల వ్యాధులను నివారిస్తుంది)

– – – === – – –

04. మహిషాసురనిర్నాశి భక్తానాం సుఖదే నమః।
రూపం దేహి జయం దేహి యశో దేహి ద్విషో జహి॥

మహిషాసురుని సంహరించి భక్తులను రక్షించిన జగన్మాత – నాకు రూపమును, విజయమును, యశస్సును ప్రసాదించుగాక. (ఈ శ్లోక స్మరణం మనలో పేరుకు పోయిన అహంకారము, తమో గుణము నశించబడుతుంది)

– – – === – – –

05. ధూమ్రనేత్రవధే దేవి ధర్మకామార్థదాయిని।
రూపం దేహి జయం దేహి యశో దేహి ద్విషో జహి॥

ధూమ్రనేత్రుని సంహరించి భక్తులను రక్షించిన జగన్మాత – నాకు రూపమును, విజయమును, యశస్సును ప్రసాదించుగాక. (ఈ శ్లోక స్మరణం వలన ఈ లోకంలో మనకు కావలసిన ధర్మబద్ధమైన అన్ని కోరికలను జగన్మాత తీరుస్తుంది)

– – – === – – –

06. రక్తబీజవధే దేవి చండముండవినాశిని।
రూపం దేహి జయం దేహి యశో దేహి ద్విషో జహి॥

రక్తబీజుని, చండ ముండాసురులను సంహరించి భక్తులను రక్షించిన జగన్మాత – నాకు రూపమును, విజయమును, యశస్సును ప్రసాదించుగాక. (ఈ శ్లోక స్మరణం వలన అనేక రక్త సంబంధమైన, క్రిమి సంబంధమైన, ఇతర అనేక శారీరక బాధలు తొలగిపోతాయి).

– – – === – – –

07. నిశుంభశుంభనిర్నాశి త్రైలోక్యశుభదే నమః।
రూపం దేహి జయం దేహి యశో దేహి ద్విషో జహి॥

శుంభ నిశుంభులను సంహరించి మూడు లోకములను రక్షించిన జగన్మాత – నాకు రూపమును, విజయమును, యశస్సును ప్రసాదించుగాక. (ఈ శ్లోక స్మరణం వలన మనలో ఉన్న కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యాలు తొలగిపోతాయి).

– – – === – – –

08. వందితాంఘ్రియుగే దేవి సర్వసౌభాగ్యదాయిని।
రూపం దేహి జయం దేహి యశో దేహి ద్విషో జహి॥

భక్తులందరిచే స్తుతించబడి సర్వ సౌభాగ్యమును ప్రసాదించే జగన్మాత – నాకు రూపమును, విజయమును, యశస్సును ప్రసాదించుగాక. (ఈ శ్లోక స్మరణం వలన మానవుడు అందరి మన్ననలను పొంది పూజనీయుడు అవుతాడు).

– – – === – – –

09. అచింత్యరూపచరితే సర్వశత్రువినాశిని।
రూపం దేహి జయం దేహి యశో దేహి ద్విషో జహి॥

మానవ మేధస్సుకు అందని, దుష్ట శిక్షకురాలైన జగన్మాత – నాకు రూపమును, విజయమును, యశస్సును ప్రసాదించుగాక. (ఈ శ్లోక స్మరణం వలన మానవునిలో, విజ్ఞాన సంపద అభివృద్ధి కలిగి, అతడు ఈ లోకానికి ఎంతగానో ఉపయోగపడతాడు).

– – – === – – –

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

10. నతేభ్యః సర్వదా భక్త్యా చాపర్ణే దురితాపహే।
రూపం దేహి జయం దేహి యశో దేహి ద్విషో జహి॥

అపర్ణ నామధేయంతో కూడా స్తుతించబడుతూ అన్ని పాపములను శమింపచేసే జగన్మాత - నాకు రూపమును, విజయమును, యశస్సును ప్రసాదించుగాక. (ఈ శ్లోక స్మరణం వలన మానవునిలో పాప తలంపులు తొలగిపోయి, ఆధ్యాత్మిక వృద్ధి కలుగుతుంది).

- - - === - - -

11. స్తువద్భ్యో భక్తిపూర్వం త్వాం చండికే వ్యాధినాశిని।
రూపం దేహి జయం దేహి యశో దేహి ద్విషో జహి॥

భక్తి పూర్వకంగా స్మరించబడినపుడు, వ్యాధి నివారకురాలైన చండిక - నాకు రూపమును, విజయమును, యశస్సును ప్రసాదించుగాక. (ఈ శ్లోక స్మరణం వలన ప్రాపంచిక సంబంధమైన విఘ్నములు, బాధలు, కష్టాలు తొలగించబడతాయి).

- - - === - - -

12. చండికే సతతం యుద్ధే జయంతీ పాపనాశిని।
రూపం దేహి జయం దేహి యశో దేహి ద్విషో జహి॥

రాక్షసులపై అన్ని యుద్ధాలలోనూ విజయాన్ని సాధించిన జగన్మాత - నాకు రూపమును, విజయమును, యశస్సును ప్రసాదించుగాక. (ఈ శ్లోక స్మరణం వలన మానవుడు నిత్య జీవితంలో అనేక విషయాలపై చేసే యుద్ధాలలో విజయుడౌతాడు).

- - - === - - -

13. దేహి సౌభాగ్యమారోగ్యం దేహి దేవి పరం సుఖమ్।
రూపం దేహి జయం దేహి యశో దేహి ద్విషో జహి॥

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

సౌభాగ్య, ఆరోగ్య, ఇహ పర సుఖాలను ప్రసాదించ గలిగిన జగన్మాత - నాకు రూపమును, విజయమును, యశస్సును ప్రసాదించుగాక. (ఈ శ్లోక స్మరణం వలన మానవుడు నిత్య జీవితంలో సుఖ జీవితానికి కావలసిన అన్ని కోరికలు తీర్చుకో గలుగుతాడు).

- - - === - - -

14. విధేహి దేవి కల్యాణం విధేహి విపులాం శ్రియమ్।
రూపం దేహి జయం దేహి యశో దేహి ద్విషో జహి॥

సమస్త శుభములను ప్రసాదించి, అన్ని విద్వేషములను పారద్రోలే జగన్మాత - నాకు రూపమును, విజయమును, యశస్సును ప్రసాదించుగాక. (ఈ శ్లోక స్మరణం వలన మానవుడు నిత్య జీవితంలో పాతుకుపోయిన అన్ని వ్యాధులను తొలగించు కోవడమే కాక, ఆధ్యాత్మిక వృద్ధిని పొందుతాడు).

- - - === - - -

15. విధేహి ద్విషతాం నాశం విధేహి బలముచ్చకైః।
రూపం దేహి జయం దేహి యశో దేహి ద్విషో జహి॥

చెడు ఆలోచనలను నాశనం చేసే శక్తిని ప్రసాదించే జగన్మాత - నాకు రూపమును, విజయమును, యశస్సును ప్రసాదించుగాక. (ఈ శ్లోక స్మరణం వలన మానవుడు అన్ని నకారాత్మక ఆలోచనలనుండి బయటపడి, అంతర్గతంగా శక్తివంతుడు అవుతాడు).

- - - === - - -

16. సురాసురశిరోరత్న నిఘృష్టచరణేఽ(అ)ంబికే।
రూపం దేహి జయం దేహి యశో దేహి ద్విషో జహి॥

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

దేవతలు, రాక్షసులు ఇరువురిచే పూజింపబడుతూ, వారు దేవి పాదములపై తమ శిరస్సులను ఉంచి ప్రార్థించే జగన్మాత - నాకు రూపమును, విజయమును, యశస్సును ప్రసాదించుగాక. (ఈ శ్లోక స్మరణం వలన మానవుడు రాక్షస ప్రవృత్తిని పోగొట్టుకుని దైవీ శక్తిని పొందగలుగుతాడు).

- - - === - - -

17. విద్యావంతం యశస్వస్తం లక్ష్మీవంతంచ మాం కురు।
రూపం దేహి జయం దేహి యశో దేహి ద్విషో జహి॥

జ్ఞానమును, యశస్సును, ఐశ్వర్యాన్ని పుష్కలంగా ప్రసాదించగల జగన్మాత - నాకు రూపమును, విజయమును, యశస్సును ప్రసాదించుగాక. (ఈ శ్లోక స్మరణం వలన మానవుడు ప్రపంచానికి ఉపయోగపడి అందరిచే కీర్తించబడుతాడు).

- - - === - - -

18. దేవి ప్రచండదోర్దండదైత్యదర్పనిషూదిని।
రూపం దేహి జయం దేహి యశో దేహి ద్విషో జహి॥

తన అపారమైన పరాక్రమంతో రాక్షసుల గర్వాన్ని అణచిన జగన్మాత - నాకు రూపమును, విజయమును, యశస్సును ప్రసాదించుగాక. (ఈ శ్లోక స్మరణం వలన మానవునిలోని అసుర ప్రవృత్తి తొలగిపోయి పదిమందికి ఉపయోగపడే అవకాశం కలుగుతుంది).

- - - === - - -

19. ప్రచండదైత్యదర్పఘ్నే చండికే ప్రణతాయ మే।
రూపం దేహి జయం దేహి యశో దేహి ద్విషో జహి॥

దుర్మార్గులు, దుష్టులు, అతి బలవంతులు అయిన రాక్షసుల గర్వాన్ని అణచిన జగన్మాత - నాకు రూపమును, విజయమును, యశస్సును ప్రసాదించుగాక. (ఈ శ్లోక స్మరణం వలన మనకు సంఘంలోని అందరి వ్యక్తులనుండి సహాయ సహకారాలు లభిస్తాయి).

- - - === - - -

20. చతుర్భుజే చతుర్వక్త్రసంస్తుతే పరమేశ్వరి।
రూపం దేహి జయం దేహి యశో దేహి ద్విషో జహి॥

నాలుగు భుజములు కలిగి, నాలుగు వక్త్రములతో బ్రహ్మచే నిరంతరం స్తుతించబడే జగన్మాత - నాకు రూపమును, విజయమును, యశస్సును ప్రసాదించుగాక. (ఈ శ్లోక స్మరణం వలన సంగీతము, నృత్యము మొదలైన అన్ని కళలను ప్రదర్శించేవారిలోనూ, ఆ కళలు మరింత అభివృద్ధి చెందుతాయి).

- - - === - - -

21. కృష్ణేన సంస్తుతే దేవి శశ్వద్భక్త్యా సదాంబికే।
రూపం దేహి జయం దేహి యశో దేహి ద్విషో జహి॥

ప్రేమ స్వరూపుడు, జగద్గురువు అయిన శ్రీ కృష్ణ పరమాత్మచే నిరంతరం స్తుతించబడే జగన్మాత - నాకు రూపమును, విజయమును, యశస్సును ప్రసాదించుగాక. (ఈ శ్లోక స్మరణం వలన ప్రేమ, ఇతరులను రక్షించుట, జ్ఞానము మొదలైన సద్గుణాలు ఎంతగానో వృద్ధి పొందుతాయి).

- - - === - - -

22. హిమాచలసుతానాథసంస్తుతే పరమేశ్వరి।
రూపం దేహి జయం దేహి యశో దేహి ద్విషో జహి॥

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

స్వయంగా ఆదిదేవుడైన ఈశ్వరునిచే ప్రస్తుతించబడిన జగన్మాత - నాకు రూపమును, విజయమును, యశస్సును ప్రసాదించుగాక. (ఈ శ్లోక స్మరణం వలన అమ్మ ప్రేమ, కరుణతో పాటు ఈశ్వర అనుగ్రహం కూడా పరిపూర్ణంగా లభిస్తుంది).

- - - === - - -

23. ఇంద్రాణీపతి సద్భావపూజితే పరమేశ్వరి।
రూపం దేహి జయం దేహి యశో దేహి ద్విషో జహి॥

సర్వ దేవతా గణములకు నాయకుడైన (ఇంద్రాణీపతి) ఇంద్రునిచే స్తుతించబడే జగన్మాత - నాకు రూపమును, విజయమును, యశస్సును ప్రసాదించుగాక. (ఈ శ్లోక స్మరణం వలన నాయకత్వ లక్షణాలు, రాజ్యాధిపత్యం లభిస్తాయి).

24. దేవి భక్తజనోద్దామదత్తానందోదయేఽ(అ)oబికే।
రూపం దేహి జయం దేహి యశో దేహి ద్విషో జహి॥

తన భక్తుల హృదయంలో నిరంతరం కొలువుండి, వారి హృదయాన్నే తన మందిరంగా చేసుకునే జగన్మాత - నాకు రూపమును, విజయమును, యశస్సును ప్రసాదించుగాక. (ఈ శ్లోక స్మరణం వలన స్వయంగా దేవి భక్తునిలో కొలువై ఉంటుంది కనుక, ఫలితం అపారమైనదిగా ఉంటుంది)

25. భార్యాం మనోరమాం దేహి మనోవృత్తానుసారిణీమ్।
రూపం దేహి జయం దేహి యశో దేహి ద్విషో జహి॥

సహధర్మచారిణియై భర్తయొక్క అన్ని మంచి కార్యములలోనూ తోడుగా నిలిచే భార్యను ప్రసాదించ గలిగిన జగన్మాత - నాకు రూపమును, విజయమును, యశస్సును ప్రసాదించుగాక. (ఈ శ్లోక స్మరణం వలన మానవునియొక్క సాంసారిక జీవితం సుఖంగా, ప్రశాంతంగా సాగిపోతుంది).

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

26. తారిణి దుర్గసంసారసాగరస్యాచలోద్భవే।
రూపం దేహి జయం దేహి యశో దేహి ద్విషో జహి॥

సంసార సాగరము అనే కొండను పిండి చేసి భవసాగరమును సురక్షితంగా దాటించ గలిగిన జగన్మాత - నాకు రూపమును, విజయమును, యశస్సును ప్రసాదించుగాక. (ఈ శ్లోక స్మరణం వలన మానవుడు అతి సులభంగా ఈ ప్రపంచం లోని అన్ని బాధలను, కష్టాలను అతిక్రమించ గలుగుతాడు).

27. ఇదం స్తోత్రం పఠిత్వా తు మహాస్తోత్రం పఠేన్నరః।
సప్తశతీం సమారాధ్య వరమాప్నోతి దుర్లభమ్॥

ఈ స్తోత్రాన్ని పఠించిన వారికి జగన్మాత సప్తశతీ పారాయణ ఫలితాన్ని ప్రసాదిస్తుంది.

- - - === - - -

- - ఇతి శ్రీమార్కండేయ పురాణే " అర్గళా స్తోత్రమ్ " సంపూర్ణమ్ - -

- - - === - - -

Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్





(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. –944 044 9650, 994 994 1430)

Kiron Type Institute